


# నవభూమి

## జిల్లా అనుబంధం

12 జూన్ ,2025 గురువారం పేజీలు: 06

www.epaper.navabhoomi.in


### పాల్వంచ హోటళ్ళపై


# సివిల్ సప్లై అధికారుల దాడి

◆ 12 కేసుల నమోదు..25 సిలిండర్లు సీజ్




**పాల్వంచ జూన్ 11 నవభూమి ప్రతినిది:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ పట్టణంలో బుధవారం హొటల్లు, కర్రీ పాయింట్లు, రెస్టారెంట్ లలో సివిల్ సప్లై అధికారులు తనిఖీలు నిర్వహించారు. పాల్వంచ సివిల్ సప్లై డిటి శ్రీనివాస్ నేతృత్వంలో ఈ దాడులు నిర్వహించారు. మొత్తం 25 వ్యాపార సముదాయాల్లో తనిఖీలు నిర్వహించి, 12 మందిపై 6ఏ కేసు నమోదు చేశారు. 35 సిలిండర్లను సీజ్ చేశారు. ఇదిలా ఉండగా పాల్వంచ లోని ఓ ప్రముఖ రెస్టారెంట్ లో దొరికిన సిలిండర్లకు జిల్లా స్థాయి అధికారి సిఫారసు మేరకు సివిల్ సప్లై అధికారులు వదిలి వేసినట్లు సమాచారం. గృహ అవసరాలకు వినియోగించాల్సిన సిలిండర్ లను వ్యాపార నిమిత్తం వినియోగించినందుకు గాను వారిపై కేసులు నమోదు చేసినట్లు సివిల్ సప్లై డిటిహెచ్ శ్రీనివాస్ తెలిపారు. ఆయన వెంట హెచ్.పీ గ్యాస్ మేనేజర్ లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రజలకు కనీస సౌకర్యాలను అందించటమే లక్ష్యం: ఎస్పీ రోహిత్



### శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వ్యక్తులపై

# కఠిన చర్యలు






**భద్రాచలం జూన్ 11 నవభూమి ప్రతినిధి:** జిల్లా ఎస్పీ రోహిత్ రాజు భద్రాచలం పోలీస్ స్టేషన్ ను బుధవారం సందర్శించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించారు. అనంతరం అక్కడ ఉన్న పోలీస్ అధికారులు, సిబ్బందికి పలు సూచనలు చేశారు. పోలీస్ స్టేషన్ పరిసరాలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచుకోవాలని, వివిధ సమస్యలతో పోలీస్ స్టేషన్కు వచ్చే బాధితులకు న్యాయం చేకూర్చే విధంగా బాధ్యతగా మెలగాలని సూచించారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన పలు కేసుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. పెండింగ్లో ఉన్న కేసుల సత్వర పరిష్కారానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని తెలిపారు. పోలీస్ స్టేషన్లో పనిచేసే అధికారులు సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సైబర్ నేరాల బారిన పడకుండా జిల్లా ప్రజలను ఎప్పటికప్పుడు అప్రమత్తం చేస్తూ విస్తృతస్థాయిలో ప్రచారం చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ జి. నరేందర్, భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్, భద్రాచలం ఇన్స్పెక్టర్ నాగరాజు, ఎస్సైలు స్వప్న, రామకృష్ణ, శ్యామ్ ప్రసాద్ సిబ్బంది పాల్గొన్నారు.

# సమస్యల బడులు

**ఉమ్మడి ఖమ్మం జిల్లా-నవభూమిప్రతినిధి**

విద్యారంగాన్ని ఏళ్లకేళ్లుగా పట్టిపీడిస్తున్న పాఠశాలల హేతుబద్ధీకరణ, ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ ఊసెత్తకుండానే విద్యాసంవత్సరం మొదలవుతుండడం.. ఉపాధ్యాయులతోపాటు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యావేత్తలు, విద్యాభిమానులకు తీవ్ర నిరాశను కలిగిస్తోంది. విద్యారంగాన్ని మరింత పటిష్టం చేస్తామని, అదే తమ తొలి ప్రాధాన్యమని.. రాష్ట్రంలో కొలువుదీరిన కొత్తలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రకటించుకుంది. పైగా అట్టహాసంగా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీలను కూడా ఏర్పాటు చేసింది. పాఠశాలలను క్రమద్ధీకరిస్తామని, దాంతోపాటే ఉపాధ్యాయుల హేతుబద్ధీకరణ చేపడుతామని ప్రకటించింది. ఈ ప్రక్రియను వేసవి సెలవుల్లోగా ముగిస్తామని, నూతన విద్యాసంవత్సరాన్ని పండుగ వాతావరణంలో ప్రారంభిస్తామని గొప్పలు చెప్పింది. కానీ.. ఆచరణలో మాత్రం ఆ దిశగా ఒక్క అడుగు కూడా ముందుకు పడకపోవడం గమనార్హం.



కొన్ని పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థుల నిష్పత్తికి మించి ఉపాధ్యాయులున్నారు. మరికొన్ని చోట్ల ఈ నిష్పత్తి తక్కువగా ఉండి ఉపాధ్యాయుల కొరత వేధిస్తోంది. దీంతో ఖమ్మం జిల్లాలో ఏటికేడాది విద్యార్థుల్లేక మూతపడుతున్న పాఠశాలల సంఖ్య పెరుగుతోంది. ఆ సంఖ్య గత విద్యాసంవత్సరం నాటికి 66కి చేరుకుంది. దీంతోపాటు రెండంకెలకు చేరని విద్యార్థులున్న పాఠశాలల సంఖ్య 137గా ఉంది. ఇవి కూడా రేపోమాపో మూతపడడం ఖాయంగా కనిపిస్తోంది.

గత అనుభవాలను విస్మరిస్తున్న ప్రస్తుత పాలకులు, ఉన్నతాధికారుల వైఖరి కారణంగా ఈ స్థితి తలెత్తుతోంది. క్రమంగా విద్యారంగం క్షీణదశకు చేరుకుంది. జిల్లాలో 202 ఉన్నత పాఠశాలలుండగా.. 169 మంది మాత్రమే ప్రధానోపాధ్యాయులు పనిచేస్తున్నారు. 33 ఖాళీలు ఉన్నాయి. అన్ని విభాగాల్లో కలిపి 5,815 మంది ఉపాధ్యాయులు పనిచేయాల్సి ఉండగా.. 4,957 మంది మాత్రమే పనిచేస్తున్నారు. 858 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. తాము అధికారంలోకి వచ్చాక ఉపాధ్యాయుల బదిలీలు, ఉద్యోగోన్నతులకు అవకాశం ఇస్తామని హామీలిచ్చిన కాంగ్రెస్.. పాలనా పగ్గాలు చేపట్టి 18 నెలల గడుస్తున్నా నేటికీ ఆ హామీలు అమలుచేయలేదు. దీంతో ఉపాధ్యాయుల్లో నిరుత్సాహం నెలకొంది. గత బదిలీల్లో విద్యార్థుల సంఖ్య అధికంగా ఉన్న ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పాఠశాలలు సైతం ఉపాధ్యాయులు కోరుకోకుండా మిగిలిపోయాయి. హేతుబద్దీకరణ లేకపోవడమే అందుకు కారణం. ఫలితంగా అత్యధిక విద్యార్థులున్నచోట ఉపాధ్యాయుల కొరత ఏర్పడింది. దీంతో అప్పటికే ఉన్న ఉపాధ్యాయులకు అక్కడి బోధన వారి తలకు మించిన భారంగా మారింది.

కొత్త పాఠ్యపుస్తకాలు, ఏకరూప దుస్తులు ఇంకా ప్రభుత్వ పాఠశాలలకు పూర్తిస్థాయిలో చేరలేదు. దీంతో ఈ ఏడాది సర్కారు పాఠశాలల్లో చదువుకునే విద్యార్థులకు నిరాశే మిగలనుంది. ఈ ఏడాది పార్ట్-1లో జిల్లాకు 4,92,970 పాఠ్యపుస్తకాలు అవసరం. వీటిల్లో 4,46,410 పుస్తకాలు జిల్లా కేంద్రానికి చేరాయి. కానీ.. వీటిల్లో 60 శాతం పుస్తకాలు కూడా ఎంఈవోల ద్వారా పాఠశాలలకు చేరలేదు.

వివిధ సబ్జెక్టుల పుస్తకాలు ఒకేసారి రాకపోవడం, మరికొన్ని రోజుల తరువాత ఇంకొన్ని పుస్తకాలు రావాల్సి ఉండడం, వీటిని మండల కేంద్రాలు/పాఠశాలలకు తీసుకెళ్లేందుకు విడతల వారీగా వాహనాలకు అద్దెలు చెల్లించాల్సి ఉండడం వంటి కారణాలతో ఎంఈవోలు జిల్లా కేంద్రం నుంచి వెనువెంటనే పాఠ్య పుస్తకాలు తీసుకెళ్లడం లేదు.

హైదరాబాద్లోని పాఠ్యపుస్తకాల ముద్రణ సంస్థ నుంచి అన్ని సబ్జెక్టుల పుస్తకాలు జిల్లా కేంద్రానికే వచ్చాకే తాము మండలాలు/పాఠశాలలకు తీసుకెళ్తామని, అప్పుడైతే ఒక వాహనంలో ఒకేసారి అన్ని పుస్తకాలనూ తీసుకెళ్లొచ్చని, వాహన చార్జీలు ఎక్కువసార్లు చెల్లించే భారం తప్పుతుందని ఎంఈవోలు అంటున్నారు. ఇక పార్ట్-2 పుస్తకాలు ఎప్పుడొస్తాయో? అవి పాఠశాలలకు ఎప్పుడు చేరతాయో ప్రభుత్వానికే తెలియాలి?

గత విద్యాసంవత్సరంలో జిల్లాకు చేరిన పాఠ్యపుస్తకాల్లో సుమారు 26 వేల పుస్తకాలు లెక్కల్లోకి రావడం లేదు. అటూ గోదాముల్లోనూ లేవు. నిరుడు జిల్లాకు చేరిన పుస్తకాలకూ, విద్యార్థులకు పంపిణీ చేసిన పుస్తకాలకూ మధ్య సుమారు 26 వేల పుస్తకాల వ్యత్యాసం ఉండడం గమనార్హం. ఈ పుస్తకాలు ఉండి ఉంటే.. ఈ సంవత్సరంలో ఈ పుస్తకాల చేరిక ఆలస్యమైనా నిరుటి పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేసే అవకాశం ఉండేది. మరి లెక్కల్లోకి రాని నిరుటి 26 వేల పుస్తకాల అంశంపై విద్యాశాఖ అధికారులు ఎలాంటి విచారణ చేపడతారో చూడాలి.

ఇక విద్యార్థుల ఏకరూప దుస్తులు కూడా ఇంకా పూర్తిస్థాయిలో పాఠశాలలకు చేరలేదు. జిల్లా కేంద్రంలోని యూనిఫాం క్లాత్ బండిళ్లు కనీసం తెరుచుకోనూ లేదు. మొదటి జత యూనిఫాం క్లాత్ జిల్లాలోని అన్ని పాఠశాలలకూ(1,269) చేరింది. స్టిచ్చింగ్ కోసం ఆ క్లాత్ను సంబంధిత ఎస్హెచ్జీ టైలర్లకు ఆయా హెచ్ఎంలు అందజేశారు. ఇక రెండో జత క్లాత్ ఇప్పటికీ పూర్తిస్థాయిలో చేరలేదు. అసలు జిల్లా కేంద్రంలోని గోదాములో ఉన్న క్లాత్ బండిళ్లను కనీసం తెరిచిన దాఖలాలు కూడా లేకపోవడం గమనార్హం. ఈ నెల 3 నాటికి జిల్లా కేంద్రం నుంచి కేవలం 9 మండలాలకు మాత్రమే రెండో జత యూనిఫాం క్లాత్ చేరింది. అయితే, పాఠశాలల ప్రారంభం నాటికి విద్యార్థులకు రెండు జతల యూనిఫాం అందిస్తామన్న ప్రభుత్వ ప్రకటనలు మాత్రం ఆచరణలో సాధ్యం కాలేదు.

## మధ్యాహ్న భోజన కార్మికుల డిమాండ్



**సత్తుపల్లి, నవభూమి, జూన్ 11 :** గత విద్యా సంవత్సరం నుండి పెండింగ్లో ఉన్న మధ్యాహ్న భోజన కార్మికుల బిల్లులను తక్షణమే చెల్లించాలని ఎంఈఓ నక్క రాజేశ్వరరావుకు ఏఐపీఈసీ ఆధ్వర్యంలో బుధవారం వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ మాట్లాడుతూ సంవత్సర కాలంగా పెండింగ్లో ఉన్న పలు రకాల బిల్లులను తక్షణమే చెల్లించాలని డిమాండ్ చేశారు. సత్తుపల్లి నియోజకవర్గ కేంద్రంలోని మధ్యాహ్న భోజన కార్మికులు,ప్రభుత్వ పాఠశాలల లో పనిచేస్తున్న స్కావెంజర్స్, స్వీపర్ల సమస్యలు పరిష్కరించాలన్నారు. మధ్యాహ్న భోజన కార్మికులకు గత విద్యా సంవత్సరం రావాల్సిన మెనూ బిల్లు, వేతనాలను విడుదల చేయాలన్నారు.రానున్న రోజుల్లో మధ్యాహ్న భోజన కార్మికులకు ఇబ్బంది లేకుండా ప్రతి నెల ఐదో తారీకు బిల్లులు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని రామకృష్ణ కోరారు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్కావెంజర్స్, స్లీపర్స్కు పెండింగ్ లో ఉన్నటువంటి మూడు నెలల వేతనం తక్షణమే విడుదల చేసి వారి ఖాతాలో జమ చేయాలన్నారు. వారికి కనీస వేతనం 26,000 చెల్లించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఏ ఐ టి యు సి .మండల అధ్యక్ష కార్యదర్శులు కే బసవయ్య టి రామారావు మధ్యాహ్నం భోజనం పథకం వర్కర్ యూనియన్ మండల అధ్యక్ష కార్యదర్శులు కె వెంకమ్మ. మహదేవ లక్ష్మి. పొదిలి సావిత్రి .జరీనా. సీత. షేక్ రహీం మున్నీసా సత్యవతి వెంకటలక్ష్మి. రాజ్యలక్ష్మి.కృష్ణవేణి స్కావెంజర్స్ యూనియన్ నాయకురాలు. మహాలక్ష్మి. సుశీల. శ్రీదేవి. షేక్ మున్ని. చిట్టెమ్మ. విజయ. పార్వతి తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్‌ని కలిసిన ఆయుష్ శాఖ వైద్యాధికారులు యోగా డేకి ఆహ్వానం



**తిరుమలాయపాలెం నవభూమి జూన్ 11** 11 వ అంతర్జాతీయ యోగా దినోత్సవం 21 జూన్ 2025 జరుగు యోగా కార్యక్రమమానికి జిల్లాకలెక్టర్ శ్రీ. ముజిబుల్ ఖాన్ గారిని జాయింట్ కలెక్టర్ .%జూ%. శ్రీనివాసరెడ్డి గారిని, శ్రీమతి మాలతీ గారిని మర్యాద పూర్యకంగా కలసి యోగా డే జూన్ 21 న ఆహ్వానించినారు ఈ కార్యక్రమము లో . పద్మావతి, డాక్టర్ పి. దసరద, డాక్టర్. కనకలక్ష్మి యస్. ప్రకాష్, %ఎ%. బాబు ఝాన్సీ ప్రవేట్ యోగా ఆర్గనైజర్స్ పాల్గొన్నారు యోగా డే లొ భాగంగా ఈరోజు ఆయుర్వేదిక్ వైద్యశాల వారి ఆధ్వర్యంలో యోగా శిక్ష కులు %చీ%. శ్రీకాంత్, %ు%. ప్రసన్న, ఇరువురు గట్టయ్య సెంటర్ లొ గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కాలేజీ నందు 150 మంది విద్యార్థినులకు యోగా వల్ల ఉపయోగాలు తెలియజేసి యోగా చేయించారు కాలేజీ ప్రిన్సిపాల్ శ్రీమతి. రాజ్యలక్ష్మి, వైస్ ప్రిన్సిపాల్ కనకవల్లి పాల్గొని విజయవంతం చేసారు

## పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక నజర్

**ఖమ్మం రూరల్, జూన్ 11 :** ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని ప్రతి డివిజన్‌లో కొనసాగుతున్న పారిశుధ్య నిర్వహణ తీరుపై ప్రత్యేక దృష్టి సారించినట్లు మున్సిపాలిటీ కమిషనర్ ఆళ్ల శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. బుధవారం మున్సిపాలిటీ పరిధిలోని బారుగూడెం పెద్దతండా టీఎన్జీవోస్ కాలనీల్లో పర్యటించిన కమిషనర్ ఆయా కాలనీల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను పరిశీలించి సిబ్బంది, కార్మికులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఈ నెల 3వ తేదీ నుండి మున్సిపాలిటీ పరిధిలో 100 రోజుల కార్యక్రమం ప్రారంభమైందన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా పారిశుద్ధ నిర్వహణ ఇతర విభాగాలకు సంబంధించిన కార్యాచరణ రూపొందించి క్షేత్రస్థాయిలో అందుకు అనుకూలంగా పనులు చేపట్టినట్లు తెలిపారు.

### తీన్మార్ మల్లన్నకు దమ్ము ధైర్యం ఉంటే

# రాజీనామా చేసి మళ్లీ పోటీ చెయ్



**చింతకాని, నవభూమి, జూన్ 11:** ప్రజలను తప్పుదోవ పట్టించేందుకు ఎప్పటికప్పుడు అగ్రకుల ఆదిపత్యం అంటూ వాస్తవం లేని ప్రచారం చేస్తూ సమాజాన్ని విభజించేందుకు ప్రయత్నిస్తున్న వారి పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అగ్రకుల అభ్యుదయ సంఘం జిల్లా అధ్యక్షుడు మందటి నరేష్ చౌదరి సూచించారు. వికాసం, అభివృద్ధి, ఉపాధి గురించి మాట్లాడాల్సిన సమయంలో కొందరు స్వార్ధ పరులు స్వప్రయోజనాల కోసం కుల రాజకీయాలను వాడుతున్నారని.. వారిలో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న ఒకరని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇటువంటి పసలేని వాదనలను గుర్తించలేనంత అమాయకులు తెలంగాణ ప్రజలు కారని ఆయన విమర్శించారు. తెలంగాణను ఏ ఒక్క కులం పాలించటం లేదనీ.. అన్ని కులాలు, అన్ని మతాలు, అన్ని ప్రాంతాల ఓటర్ల తీర్పుతో ప్రస్తుత పాలన నడుస్తుంది అన్నారు. ఇందులో బిసి, ఎస్సీ, ఎస్టీ, హిందువులు, మైనారిటీ వర్గాల ప్రాతినిధ్యం ఉందన్నారు. ప్రజలకు కావాల్సింది మంచి విద్య, నాణ్యమైన వైద్యం, పరిశ్రమలు శాంతిభద్రతలు అన్నారు. అటువంటి వాటిని ప్రజలకు అందించేందుకు పోరాడే వారి నిజమైన రాజకీయ నాయకులు అవుతారన్నారు. అంతేకానీ తమ స్వార్ధ రాజకీయాల కోసం కులాలను, మతాలను ఎర వేసి ప్రయోజనాలు పొందే కొందరు వ్యక్తుల పట్ల ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. తీన్మార్ మల్లన్న లాంటి స్వార్థపర వ్యక్తులు పదవుల కోసం ఇటువంటి చిల్లర రాజకీయాలు చేస్తే తెలంగాణ సమాజం తరిమికొడుతుంది అన్నారు. తెలంగాణకు అత్యంత ప్రమాదకరమైనది ఏదైనా ఉందంటే అది కులాలు మతాల వల్ల కాదు. సమాజాన్ని చీల్చి తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రజల మధ్య చిచ్చుపట్టే వారిదే. తెలంగాణకు సమైక్యత, అభివృద్ధి, దార్శనిక నాయకత్వం అవసరం అన్నారు. అంతేకానీ సమాజంలో కులమత బేధాలు విడిచి సమైక్యంగా ఉన్న ప్రజలు, వర్గాల మధ్య కుల చిచ్చుపెట్టే తీన్మార్ మల్లన్న లాంటి స్వార్థపర నాయకుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నారు. తీన్మార్ మల్లన్నకు దమ్ము, ధైర్యం ఉంటే ఎమ్మెల్సీ కి రాజీనామా చేసి మళ్లీ పోటీ చేసి గెలవాలన్నారు. వచ్చే ఎన్నికల్లో ఇలాంటి స్వార్థపర నాయకులకు ప్రజలు బుద్ధి చెప్పే రోజులు దగ్గరలో ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**గార్ల, నవభూమి, జూన్ 11:** ప్రజాస్వామ్యయుతంగా పాలన సాగించాల్సిన కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి నియంతృత్వ విధానాలతో పాలన సాగిస్తుందని సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్ళపల్లి శ్రీనివాస్ విమర్శించారు. సిపిఐ గార్ల మండల మూడవ మహాసభ మండలం పరిధిలోని కొత్త తండాలో బుధవారం బట్టు వీరన్న కోటేశ్వరి అధ్యక్షతన జరిగింది. ఈ మహాసభలో ఆయన మాట్లాడుతూ ప్రజా అవసరాలకు అనుగుణంగా పథకాలను రూపొందించి అమలు చేయాల్సింది పోయి తమకు నచ్చిన విధంగా పథకాలను ప్రవేశపెట్టి ప్రజలను ఆందోళనకు గురి చేస్తుందన్నారు. మావోయిస్టు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నంబాల కేశవరావు మరికొందరు మావోయిస్టుల ఎన్కౌంటర్ల పై సుప్రీంకోర్టు సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరపాలని ఆయన డిమాండ్ చేశారు. ప్రజా హక్కులు,వనరుల దోపిడీకి వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న విప్లవ కారులను బూటకపు ఎన్కౌంటర్ల పేరుతో కాల్చి చంపడం సమంజసం కాదన్నారు. శాంతి చర్చలకు మావోయిస్టులు సిద్ధమని ప్రకటిస్తున్న పట్టించుకోకుండా ఉద్దేశపూర్వకంగానే ఎన్కౌంటర్లకు పూనుకోవటం సహేతుకం



కాదన్నారు. ఇది ప్రజాస్వామ్యక హక్కులను విఘాతం కలిగించే విధంగా ఉందన్నారు. కార్మికుల కు అండగా ఉంటూ సుదీర్ఘమైన పోరాటాలు త్యాగాలతో నిర్మితమైన ఎర్రజెండా పార్టీకి ఎదురులేదని, మరో వందేళ్ళైన చెక్కుచెదరకుండా అజేయంగా నిలుస్తుందని, నిరంతరం సమరశీల పోరాటాలు సాగిస్తున్న సిపిఐ పార్టీ ఒక ప్రాంతానికి ఒక వర్గానికి పరిమితం కాదని శ్రీనివాస్ స్పష్టం చేశారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సిపిఐ మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి బి. విజయ సారథి మాట్లాడుతూ దోపిడీ, అణచివేతకు గురవుతూ దుర్భర జీవితాలు గడుపుతున్న ఏజెన్సీ ప్రాంత ప్రజల జీవన ప్రమాణాల మార్పుకు నాంది పలికి ఆధునికత వైపు నడిపించేదే ఎర్రజెండానని, అసమానతలు లేని సమాజ నిర్మాణమే కమ్యూనిస్టుల లక్ష్యమన్నారు. మహాసభకు ముందుగా పతాకావిష్కరణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర సమితి సభ్యుడు శ్రీనివాస్ మండల కార్యదర్శి జంపాల వెంకన్న, రాగం రమేష్, కృష్ణమూర్తి, భీముడు, వీరన్న, రమేష్, జనార్ధన్, భిక్షమయ్య, సత్యనారాయణ, లోకేష్, ఉపేందర్, సరిత, శివ, జ్యోతి, వెంకన్న, నాగయ్య, సుధాకర్ రెడ్డి, తదితరులు పాల్గొని ప్రసంగించారు.

# క్షయ రహిత భారత్‌యే లక్ష్యంగా నడుం బిగించాలి

**గార్ల, నవభూమి, జూన్ 11:** టిబి ముక్త్ భారత్ ( క్షయ రహిత భారత్ ) యే లక్ష్యంగా ప్రతి ఒక్కరు నడుం బిగించాలని ప్రభుత్వ వైద్య, ఆరోగ్య శాఖ నోడల్ అధికారి రాజ్ కుమార్ జాదవ్ పిలుపునిచ్చారు. గార్ల మండల పరిధిలోని ముల్కనూర్ లో టిబి ముక్త్ భారత్ అభియాన్ క్యాంపును బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశంలో టీబీని అంతం చేయాలని ఇందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని కోరారు.సరైన ఆహారపు అలవాట్లను పాటించడం, మద్యం, ధూమపానం, వంటి వివిధ రకాల వ్యసనాలకు దూరంగా ఉండటం ద్వారా టీబి వ్యాధులను నివారించవచ్చు నన్నారు. టిబి వ్యాధి బారిన పడిన ప్రజలకు ఉచిత రోగ నిర్ధారణ, ఉచిత మందులు, ఇతర సహాయాన్ని అందించడానికి ప్రభుత్వం అవిశ్రాంతంగా కృషి చేస్తుందని తెలిపారు. క్షయ సోకిన తర్వాత కంటే ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాల్సిన అవశ్యకతను ఈ సందర్భంగా ఆయన వివరించారు. 60 సంవత్సరాల పైబడిన వారు దగ్గు, దుమ్ము, ఎయిడ్స్,క్షయ, డయాబెటిస్, ఆల్కహాల్ తీసుకోవడం వంటి వారిని గుర్తించి పరీక్షలు చేయించుటకు అందరు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఇస్మాయిల్, శివకుమార్, జయరాం, ఆశా కార్యకర్తలు, ఏఎన్ఎమ్ లు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.



# సిపిఐ పాల్వంచ మండల కార్యదర్శిగా వీసంశెట్టి

### సహాయ కార్యదర్శిగా గుండాల నాగరాజు

### సిపిఐ పాల్వంచ మండల నూతన కమిటీ ఏకగ్రీవ ఎన్నిక

### 91మందితో నూతన మండల సమితి ఏర్పాటు





**పాల్వంచ టౌన్ జూన్ 11 నవభూమి ప్రతినిధి:** సిపిఐ పాల్వంచ మండల నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం మండల పరిధిలోని పాండురంగాపురంలో జరిగిన సిపిఐ పాల్వంచ మండల 19వ మహాసభ జరిగింది. వివిధ సమస్యలుపై చర్చించి డిమాండ్ల సాధనకు తీర్మానాలు చేశారు. అనంతరం నూతనంగా 91మందితో మండల కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల కార్యదర్శిగా వీసంశెట్టి పూర్ణచంద్రరావు, సహాయ కార్యదర్శిగా గుండాల నాగరాజు లు తిరిగి ఎన్నిక అయ్యారు. వారితో పాటు 39 మందితో కార్యవర్గం, 91 మందితో కౌన్సిల్ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

# పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన

### గోడప్రతిని ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

**ఖమ్మం నవభూమి బ్యూరో, జూన్11:** మహిళా సాధికారత కేంద్రం ఖమ్మం జిల్లా అధ్వా పని ప్రదేశాల్లో మహిళలపై లైంగిక వేదింపుల నిరోధక చట్టం పై అవగాహనకు రూపొందించిన గోడ ప్రతులు, కరపత్రాలను బుధవారం కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, ఆదనపు కలెక్టర్ లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లతో కలిసి అవిష్కరించారు. కలెక్టరేట్, ప్రభుత్వ కార్యాలయాలలో మహిళా రక్షణ కోసం ఏర్పాటు చేసే ఫిర్యాదుల స్వీకరణ పెట్టెలను కలెక్టర్ పరిశీలించారు. మహిళాల భద్రత కోసం లైంగిక వేదింపుల చట్టం పోష్ యాక్ట్ మహిళలు పనిచేసే ప్రదేశంలో మగవారు అనుచితంగా ప్రవర్తించడం, లైంగిక దాడులు, అవాంచనీయ, అసాంఘిక ప్రవర్తన ద్వారా వేధించిన వారి పట్ల ఈ చట్టం వర్తిస్తుందని కలెక్టర్ తెలిపారు. మహిళల ఫిర్యాదుల కోసం కలెక్టరేట్ గ్రౌండ్, ఫస్ట్, సెకండ్ ఫ్లోర్లలోని టాయిలెట్ల వద్ద ఫిర్యాదు స్వీకరణ పెట్టెలను ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ అన్నారు. హెల్ప్ లైన్ 181 నెంబర్ ఉపయోగించుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల పరిరక్షణ కమిటీ చైర్ పర్సన్ భారత రాణి, జిల్లా సంక్షేమ అధికారి రాంగోపాల్ రెడ్డి, జిల్లా బాలల సంరక్షణ అధికారిణి విష్ణు చందన, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.






### అమాయక ఆదివాసీలపై

# యుద్ధం ప్రకటించిన మోడీ, షా

- రాజ్యాగాన్ని ఉల్లంగిస్తున్న కేంద్రం చర్యలని ఎండగట్టాలి
- ఆపరేషన్ కగార్ ముమ్మాటికీ రాజ్యంగ ఉల్లంగనే
- హత్యాకాండను నిలిపివేసి తక్షణమే శాంతి చర్చలు జరపాలి
- వామపక్ష, విపక్షాల సదస్సులో నేతలు

**కొత్తగూడెం జూన్ 11 నవభూమి ప్రతినిధి:** మధ్యభారతంలోని అమాయక ఆదివాసీ గిరిజనులపై ప్రధాని మోడీ, హెూమ్ మంత్రి అమిత్ షా యుద్ధం ప్రకటించి హత్యాకాండకు పాల్పడుతోందని, ఈ చర్యలను దేశ ప్రజలు ముక్తకంఠంతో కండించాలని సిపిఐ భద్రాద్రి జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, న్యూడెమోక్రసీ రాష్ట్ర నాయకులు ఆవునూరి మధు, సీపీఎం జిల్లా నాయకులు రేపాకుల శ్రీనివాస్, టిజెఎస్ జిల్లా నాయకులూ మల్లెల రామనాథం, మాస్ లైన్ జిల్లా నాయకులు జాటోత్ కృష్ణ, కాంగ్రెస్ నాయకులు గౌస్ పాషా, బిఆర్ఎస్ జిల్లా నాయకులు అనుదీప్, బిఎస్పి జిల్లా నాయకులు కురుమళ్ల శంకర్, టిపిఎఫ్ జిల్లా నాయకులు ప్రశాంత్ పిలుపునిచ్చారు. మంగళవారం శేషగిరిభవన్ లో జరిగిన వామపక్ష, విపక్షాల ఆధ్వర్యంలో జరిగిన సదస్సులో నాయకులు మాట్లాడారు. భారత రాజ్యాంగాన్ని, ఆదివాసీ చట్టాలను కేంద్రప్రభుత్వం ఉల్లంగించి ఆపరేషన్ కగార్ పేరుతో దుర్మార్గపు చర్యలకు పాల్పడుతోందని, అమాయక ఆదివాసీ బిడ్డలను పొట్టనపెట్టుకుంటోందని ఆరోపించారు. దేశ రక్షణకోసం సరిహద్దుల్లో ఉంచాల్సిన సైనికులను ప్రజలకోసం పోరాడుతున్న మావోఇస్టులపైకి ఉసిగొల్పుతూ హత్యలకు ప్రేరేపిస్తోదని విమర్శించారు. 2026 నాటికి మావోయిస్టులను లేకుండా చేస్తామని అమిత్ షా ప్రకటించడాన్ని దేశ ప్రజలు కోరుకోవడం లేదని, పేదరిక నిర్మూలన, పూర్తి స్థాయిలో విద్య, వైద్యం,



ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిస్తామని బాధ్యతగా కేంద్ర పాలకులు ప్రకటిస్తే ప్రజలు స్వాగతిస్తారని అన్నారు. అటవీ ప్రాంతంలో ఖనిజ సంపదకు కాపలాదారులుగా ఉన్న గిరిజనులను, మావోయిస్టులను మట్టిబెట్టి కార్పొరేట్ శక్తులకు కట్టబెట్టే కుట్రలో భాగంగానే ఆపరేషన్ కగార్ కు కేంద్రం తెరలేపిందని ఆరోపించారు. తక్షణమే ఆపరేషన్ కగార్ పేరుతో జరుపుతున్న హత్యాకాండకు స్వస్తి చెప్పి శాంతి చర్చలను కేంద్రం ముందుకు రావాలని డిమాండ్ చేశారు. గౌని నాగేశ్వరరావు, కంచర్ల జమలయ్య అధ్యక్షతన జరిగిన సదస్సులో నాయకులు చంద్రగిరి శ్రీనివాసరావు, వాసిరెడ్డి మురళి, వంగ వెంకట్, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఫహీమ్, కె ఉమర్, కల్తీ వెంకటేశ్వర్లు, సతీష్, గోపాల్ రావు, దేవదానం, భూక్యా రమేష్, కృష్ణయ్య, సంజీవ్, నాగమణి తదితరులు పాల్గొన్నారు.

### ఏజెన్సీ ప్రజలకు కనీస సౌకర్యాలను

# అందించటమే లక్ష్యం

**చర్ల / కొత్తగూడెం జూన్ 11 నవభూమి ప్రతినిధి:** జిల్లాలోని మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని,వారికి కనీస సౌకర్యాలను అందజేయటమే ప్రధాన లక్ష్యమని ఎస్పీ రోహిత్ అన్నారు. బుధవారం చర్ల మండలంలోని మావోయిస్టు ప్రభావిత సరిహద్దు గ్రామాలైన 20 గ్రామాలకు మినీ రైస్ మిల్లులను అందజేసిన కార్యక్రమంలో ఎస్పీ రోహిత్ రాజు పాల్గొన్నారు. రాళ్లపురం గ్రామంలో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో ఎస్పీ తో పాటు అడిషనల్ ఎస్పీ ఆపరేషన్స్ నరేందర్,భద్రాచలం ఏఎస్పీ విక్రాంత్ కుమార్ సింగ్ పాల్గొన్నారు. సుమారుగా 50 లక్షల రూపాయల వ్యయంతో 20 గ్రామాల ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా మినీ రైస్ మిల్లులను ఏర్పాటు చేయడం జరిగిందని ఎస్పీ తెలిపారు. మినీ రైస్ మిల్లు కొరకు ఏర్పాటు చేసిన షెడ్డుతో కలిపి ఒక్కో యూనిట్ విలువ 2,50,000 రూపాయల ఖర్చుతో 20 గ్రామాలలో 20 యూనిట్లను ఏర్పాటు చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలిపారు. రాళ్లపురం గ్రామంలో చర్ల పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో ఎస్పీ మాట్లాడుతూ నిషేధిత మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో నివసించే ఆదివాసీ ప్రజలకు విద్య,వైద్యం,రవాణా వంటి కనీస సౌకర్యాలతో పాటు మౌళిక సదుపాయాలను కూడా అందించటమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ కృషి చేస్తుందని అన్నారు. తమ తమ గ్రామాలలో ఎలాంటి సమస్యలు ఉన్న పోలీసు వారి దృష్టికి తీసుకురావాలని, సమస్యల పరిష్కారానికి సంబంధిత శాఖల అధికారులతో మాట్లాడి కృషి చేస్తామని తెలిపారు. ఏజెన్సీ గ్రామాలలోని యువత అన్ని రంగాల్లో ముందుండాలని తెలిపారు. రాళ్లపురం గ్రామం నుండి జాతీయ స్థాయిలో సెయిలింగ్ క్రీడలో పాల్గొన్న ఆడమయ్యను ప్రతి ఒక్కరూ స్ఫూర్తిగా తీసుకోవాలని అన్నారు. అనంతరం అడమయ్యను ఎస్పీ గ్రామస్తుల సమక్షంలో ఘనంగా సన్మానించారు. నిషేధిత మావోయిస్టు పార్టీ నాయకులు తమ ఉనికిని చాటుకోవడానికే చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడుతున్నారని, అలాంటి అసాంఘిక శక్తులకు ఎవరూ సహకరించకూడదని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం తరపున పోలీసు శాఖ ఆదివాసి ప్రజలకు అందిస్తున్న అభివృద్ధిని, లొంగిపోయిన మావోయిస్టులకు కల్పిస్తున్న పునరావాస సౌకర్యాలను దృష్టిలో ఉంచుకొని మావోయిస్టు పార్టీలో పనిచేసే సభ్యులు జనజీవన స్రవంతిలో కలవాలని కోరారు. రాళ్లపురం





ఎస్పీ రోహిత్ రాజు





గ్రామం నుండి నిషేధిత మావోయిస్టు పార్టీలో పని చేస్తున్న పొడియం లక్ష్మి కుటుంబాన్ని సందర్శించి, ఆమె కుటుంబ సభ్యులకు దుస్తులను అందజేశారు. ఆ గ్రామంలో ఏర్పాటు చేసిన మినీ రైస్ మిల్లును ప్రారంభించి, మిషన్ పని చేసే విధానాన్ని ఎస్పీ పరిశీలించారు. ఈ సమావేశంలో పాల్గొన్న గ్రామ ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం చర్ల మండల పరిధిలో ప్రస్తుతం నిర్మాణంలో ఉన్న పలు అభివృద్ధి కార్యక్రమాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో చర్ల సీఐ రాజు వర్మ, ఎస్బి ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, ఎస్సైలు నర్సిరెడ్డి, కేశవ సిబ్బంది పాల్గొన్నారు.

# ఈవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్









**ఖమ్మం కలెక్టరేట్, జూన్ 11:** త్రైమాసిక తనిఖీల్లో భాగంగా కలెక్టరేట్ ఆవరణలో ఉన్న ఈ.వి.ఎం. గోడౌన్ ను జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి బుధవారం తనిఖీ చేశారు. ముందుగా ఈవిఎం గోడౌన్ సీల్ ను పరిశీలించి రాజకీయ ప్రతినిధులు, అధికారుల సమక్షంలో సీల్ తీసి లోపలికి వెళ్లి, ఈ.వి.ఎం., వి.వి.ప్యాట్లు ఉన్న గది లోపల పరిశీలన చేసి తిరిగి సీల్ వేయించారు. తనిఖీ రిజిస్టర్ లో జిల్లా కలెక్టర్ సంతకం చేసి, మాట్లాడుతూ, సీసీ కెమెరాల పని తీరును ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ, నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సెక్యూరిటీ గార్డ్ కు తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సిహెచ్. స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డిటి అన్సారీ, రాజకీయ పార్టీ ప్రతినిధులు ఆమ్ ఆద్మీ పార్టీ ప్రతినిధి పి. శ్రీనివాస్, బిజెపి పార్టీ ప్రతినిధి టి. రవీందర్, సి.పి.ఐ.(ఎం.) పార్టీ ప్రతినిధి ఆర్. ప్రకాష్, బి.ఆర్.ఎస్. పార్టీ ప్రతినిధి సతీష్ బాబు, టి.డి.పి. పార్టీ ప్రతినిధి పి. కృష్ణప్రసాద్, కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి ఏ. గోపాల్ రావు,అధికారులు, తదితరులు ఉన్నారు.

# ఆపద మిత్రలకు విపత్తులు ఎదుర్కోవడంపై శిక్షణ

**ఖమ్మం కలెక్టరేట్, జూన్ 11:** ఆపద మిత్రలకు విపత్తులు ఎదుర్కోవడంపై జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ ఆదేశాల మేరకు బుధవారం జెడ్పీ సమావేశ మందిరంలో ఎన్.డి.ఆర్.ఎఫ్. సభ్యులు ఆర్. మాధిలేటి ఆధ్వర్యంలో శిక్షణ అందించడం జరిగింది.ఈ శిక్షణ కార్యక్రమంలో విపత్తులు సంభవించినప్పుడు ఎలా ఎదుర్కోవాలి అనే అంశంపై అవగాహన కల్పించారు. వరదలు, అగ్ని ప్రమాదాలు జరిగినప్పుడు అందుబాటులో ఉన్న వనరులతో ఏ విధంగా బయటపడవచ్చు, సిపిఆర్ ఎలా చేయాలి, దాని ప్రాముఖ్యత వంటి అంశాలను పూర్తిస్థాయిలో వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో ఆపద మిత్రలు, గ్రామీణ అభివృద్ధి సిబ్బంది, పాల్గొన్నారు.



# మహేష్ కుమార్ గౌడ్‌ను కలసిన శ్రీనివాసరెడ్డి



**ఖమ్మం, నవభూమి జూన్ 11:** పిసిసి జనరల్ సెక్రెటరీగా పదవి బాధ్యతలు తీసుకున్న శ్రీనివాసరెడ్డి బుధవారం టి పి సి సి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ పార్టీ అభివృద్ధికి కృషి చేయాలని సూచించారు. రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి కార్యక్రమాల పట్ల ప్రజలను చైతన్యం చేసి పార్టీ అభ్యున్నతికి పాటుపడాలని సూచించారు. ఈ సందర్భంగా మహేష్ గౌడ్ ను శాలువా కప్పి కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ తనను సెక్రటరీగా నియమానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

# బొమ్మనపల్లిలో బడిబాటల ర్యాలీలో మొక్కలు నాటిన ఎస్.జి.ఎఫ్





**టేకులపల్లి జూన్ 11 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తూ ప్రతి ఒక్కరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలోనే చేర్పించాలని, ప్రభుత్వం ఇచ్చిన బడిబాట పిలుపులో భాగంగా బుధవారం టేకులపల్లి మండలం బొమ్మనపల్లిలో బడిబాట ర్యాలీ నిర్వహించారు. ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ (ఎస్ .జి .ఎఫ్) ,ఉమెన్స్ గిల్డ్ ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ హై స్కూల్ బొమ్మనపల్లి, ప్రాథమిక పాఠశాల బొమ్మనపల్లి సంయుక్త భాగస్వామ్యం తో జరిగిన ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ (ఏఏపిసి) పొగాకు లక్ష్మి, స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం మంగీలాల్, హెచ్.ఎం . జర్పల పద్మ, ఇండియన్ స్కౌట్ అండ్ గైడ్ ఫెలోషిప్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్ష ,కార్యదర్శులు లోగాని శ్రీనివాస్, మహమ్మద్ ఖాసిం, ఉమెన్స్ గిల్డ్ కో ఆర్డినేటర్స్ ఎం .జ్యోతిరాణి, నీరజా షారోన్, ,సరోజ, పార్వతి, గ్రామ పెద్దలు బుర్రధర్మయ్య గౌడ్ , కోటయ్య, వల్లాల కృష్ణ, రామారావు, వెంకన్న, గుండ్ల నరసయ్య బ్రదర్స్, బీఎస్ఎన్ఎల్ లాలూ, సీ ఆర్పీ అబ్బయ్య, టీచర్ రమేష్, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ప్రాథమిక పాఠశాలలో మొక్కలు నాటిన ఎస్.జి.ఎఫ్. ఈ సందర్భంగా బొమ్మనపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఎస్జీఎఫ్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

# దిశ సమావేశం వాయిదా: కలెక్టర్ జితేష్ వి. పాటిల్




**కొత్తగూడెం జూన్ 11 నవభూమి ప్రతినిధి:** గురువారం మధ్యాహ్నం 3 గంటలకు ఐ డి ఓ సి కార్యాలయంలో జరుగనున్న దిశా కమిటీ సమావేశం అనివార్య కారణాల వల్ల వాయిదా పడినట్లు కలెక్టర్ జితేష్ వి. పాటిల్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు.తదుపరి నిర్వహించనున్న కమిటీ సమావేశం తేదీని త్వరలో ప్రకటించగలమని ఆయన చెప్పారు. కావున జిల్లాకు చెందిన పార్లమెంట్, శాసనమండలి, శాసనసభ్యులు, ఎంపీపీలు, దిశా కమిటీ సభ్యులు, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు కమిటీ సమావేశం వాయిదా పడిన సమాచారాన్ని పరిగణనలోకి తీసుకోవాలని ఆయన సూచించారు.

# భీమవరం అయ్యవారిగూడెంలలో రెవెన్యూ సదస్సులు



**ఎర్రుపాలెం,నవభూమి,జూన్ 11:** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన భూ భారతి రైతు సదస్సులతో రైతులభూసమస్యలు పరిష్కారం అవుతా యనితాసిల్దార్ మన్నె ఉషాశారద తెలిపారు. బుధవారం మండల పరిధిలోని అయ్య వారిగూడెం ప్రభుత్వ పాఠశాలలో రైతు సదస్సు తాసిల్దార్ ఉషా శారద,ఆర్ఐ రాజశేఖర్,ఏఎస్ఓ జాన్ దర్గా సాహెబ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.భీమవరం గ్రామపంచాయతీ కార్యాలయంలో రెవెన్యూ సదస్సును ఆర్ఐ ఎస్ రవి కుమార్,యుడిసి శిరీష ఆధ్వర్యంలో నిర్వహించారు.రైతులు తమ భూములకు సంబంధించిన ఫిర్యాదులను అధికారు లకుఅందజేశారు.భీమవరంరైతు సదస్సు లో తాసిల్దార్ ఉషాశారద పాల్గొని మాట్లా డారు.ప్రభుత్వం రైతుల భూ సమస్యల పరిష్కారానికి భూభారతి చట్టం తీసుకు వచ్చిందని తెలిపారు.గతంలో ధరణి చట్టంలోపరిష్కారంకాని భూసమస్యలకు భూభారతిచట్టంలో పరిష్కరిం చేందుకు ప్రభుత్వం అవకాశంకల్పించిందనన్నారు.సర్వేనెంబర్ తప్పులు, భూమిహెచ్చుతగ్గు లు,రికార్డులలోతప్పులనమోదు వంటి పలుసమస్యలను రైతులు భూభారతి చట్టం ద్వారా పరిష్కరించుకునేందుకు వీలు కలుగుతుందని అన్నారు.రైతుల దగ్గర దరఖాస్తులుస్వీకరించివారికి రసీదు అందిస్తున్నట్లు తెలిపారు.అయ్యవారి గూడెం రైతుసదస్సులో127 దరఖాస్తులు భీమవరం రైతుసదస్సులో194 దరఖాస్తు లు అందాయని అధికారులు తెలిపారు. భీమవరంరైతుసదస్సువద్ద అదే గ్రామానికి చెందిన శీలం వెంకటేశ్వర్ రెడ్డి,పుల్లారెడ్డి, తల్లపురెడ్డి వెంకటరెడ్డి తదితరులు దర ఖాస్తులు అందించేక్రమంలోవారిభూముల గట్టు తగాదాలకు సంబంధించి కాంగ్రెస్, సిపిఎం పార్టీ ఇరువర్గాల మధ్య వాగ్వి వాదాలు,ఘర్షణలుకొద్దిసేపు చోటుచేసు కున్నాయి.ఇరువర్గాలకు అధికారులు సర్ది చెప్పడంతో వివాదం ముగిసింది.ఈ కార్యక్రమంలో తాసిల్దార్ కార్యాలయ సిబ్బంది చందు,వరలక్ష్మి,వివిధ పార్టీల నాయకులు,మాజీ ప్రజా ప్రతినిధులు, రైతులు పాల్గొన్నారు.

# వరదల సమయంలో అప్రమత్తతపై అవగాహన : తాసీల్దార్ రాంప్రసాద్



**ఖమ్మం -నవభూమి:** భారీ వర్షాలు, వరదల సమయంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఉందని ఖమ్మం రూరల్ మండల తాసీల్దార్ పి.రాంప్రసాద్ అన్నారు. బుధవారం మండలంలోని తీర్థాల గ్రామంలో వివిధ శాఖల అధికారులు గ్రామ ప్రజలతో రాష్ట్ర విపత్తుల నిర్మూలన స్పందన విభాగం (ఎస్డీఆర్ఎఫ్) అవగాహన సదస్సు నిర్వహించారు. తొలుత హైదరాబాద్ నుంచి వచ్చినటువంటి ఎస్ డి ఆర్ ఎఫ్ బృందం సభ్యులు మున్నేరు పరివాహక ప్రాంతాలను నిశితంగా పరిశీలించారు. సమీప ప్రాంతాల ప్రజలను కలుసుకుని గతంలో వరదలు వచ్చిన సమయంలో పరిణామాలపై ఆరా తీశారు. అనంతరం తీర్థాల గ్రామంలోని శివాలయం ఆవరణలో తాసీల్దార్ అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ముందుగా గతంలో మున్నేరు వరదలకు పడిన ఇబ్బందులు, చోటుచేసుకున్న పరిణామాలను గ్రామస్తులు అధికారులకు వివరించారు. అనంతరం తాసీల్దార్, ఎస్ డి ఆర్ ఎఫ్ సర్కిల్ ఇన్స్పెక్టర్ జానయ్య అవగాహన కల్పించారు.జిల్లా కలెక్టర్ ఆదేశాలతో వానాకాలం సీజన్‌కు ముందే మున్నేరు పరివాహక ప్రాంతాల్లో లోతట్టు ప్రాంతాలను గుర్తించడం జరిగిందన్నారు. గతంలో ఎదురైన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సమీప గ్రామాల ప్రజలకు అవగాహన కల్పించేందుకు సదస్సును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. భారీ వర్షాలు, వరదల సమయంలో ఎలాంటి ఇబ్బందులు, ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ఉండేందుకు గాను ముందస్తు చర్యలు చేపట్టినట్లు తెలిపారు. అందులో భాగంగానే ఇప్పటికే గ్రామ, మండల స్థాయిలో ఆపత్ మిత్ర కమిటీలను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. వివిధ శాఖలకు సంబంధించిన సిబ్బంది, గ్రామ పెద్దలు, యువకులను ఇందులో సభ్యులుగా చేర్చడం జరిగిందన్నారు.

# మైనారిటీ గురుకుల సిబ్బంది వేతనాలు చెల్లించాలి

## మైనారిటీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు యాకూబ్ పాషా

## 2 నెలలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న ఉద్యోగులు

## మైనారిటీ గురుకులాల పట్ల నిర్లక్ష్యం వీడాలి



**పాల్వంచ జూన్ 11 నవభూమి ప్రతినిది:** తెలంగాణ రాష్ట్రంలోని మైనారిటీ గురుకుల విద్యాసంస్థల్లో పనిచేస్తున్న టీచింగ్, నాన్ టీచింగ్ ఉద్యోగుల వేతనాలను వెంటనే విడుదల చెయ్యాలని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మైనారిటీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఎండీ. యాకూబ్ పాషా బుధవారం న ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా గల 204 మైనారిటీ పాఠశాలలు, 204 కళాశాలల్లో పనిచేస్తున్న వందలాది మంది ఔట్ సోర్సింగ్, టీచింగ్ - నాన్ టీచింగ్, నాన్ సాంక్షన్ ఉద్యోగులకు గత 2 నెలలుగా ప్రభుత్వం వేతనాలు చెల్లించని కారణంగా ఆర్థిక ఇబ్బందులకు గురి అవుతున్నారని, ఈ నెలలో జరిగిన ఈద్ ఉల్ ఆదా(బక్రీద్) పండుగ కూడా జరుపుకోలేక పస్తులు ఉండేపరిస్తితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. చాలీ చాలని వేతనాలతో దుర్భర జీవితం గడుపుతున్న ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల జీతభత్యాలు సక్రమంగా చెల్లించడంలో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలం అవుతుందని అన్నారు. ప్రభుత్వం మైనారిటీ గురుకులాల్లో పనిచేస్తున్న ఉద్యోగుల పట్ల నిర్లక్ష్య వైఖరి విడనాడి గత 2 నెలల నుండి పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే విడుదల చేయడంతో పాటు ప్రతీ నెల క్రమంగా వేతనాలు చెల్లించాలి అని ప్రభుత్వాన్ని కోరారు.

# స్వచ్ఛ మిత్ర వర్కర్స్‌కు విద్యాశాఖ ఆధ్వర్యంలో శిక్షణ



**పాల్వంచ జూన్ 11 నవభూమి ప్రతినిది:** విద్యా శాఖ అదేశాల ప్రకారం పట్టణ, మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న స్వచ్ఛ మిత్ర (స్కావెంజర్స్ ) లకు బుధవారం పాల్వంచలోని బొల్లోరిగూడెం హై స్కూల్ లో ఒకరోజు శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. నూతన విద్యా సంవత్సరం ప్రారంభం అవుతున్న దృశ్య ఆయా పాఠశాలల్లో పనిచేసే స్వచ్ఛ మిత్ర సభ్యులు నిర్వహించాల్సిన పనులపై ఈ శిక్షణ కొనసాగింది. ఈ సందర్భంగా మండల విద్యాశాఖ అధికారి ఏ శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ.... మరుగుదోడ్ల, పరిశుభ్రత, కిచెన్ గార్డెన్ పెంపకం, జిల్లా కలెక్టర్ సూచించిన వివిధ ఔషద మొక్కలు పెంపకం చేపట్టాలని పాఠశాల పరిశుభ్రత విషయం లో ఎక్కడ రాజి పడకుండా బాధ్యత యుతంగా భావించి, పాఠశాలలో మంచి ఆహ్లాద వాతావరణం లో విద్యాభ్యాసం కొనసాగటం లో స్వచ్ఛ మిత్రల పాత్ర ఎక్కువ అని అన్నారు. ప్రధానోపాధ్యాయుల సూచనలు పాటిస్తూ పాఠశాలను ఆదర్శ వంతంగా, నిర్వహించాలని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ నోడల్ ఆఫీసర్, ప్రకాష్ రావు, ఆర్ పి శ్రీనివాస్, రమేష్, రాంబాబు, శ్రావణి పాల్గొన్నారు.

# పదవీవిరమణ చేసిన అంగన్వాడీ టీచర్‌కు ఘనసన్మానం




**ఏర్రుపాలెం,నవభూమి, జూన్ 11 :** మండల పరిధిలోని ఎర్రుపాలెం సెక్టార్ లోని చొప్పకట్లపాలెం 2 అంగన్వాడి ఉపాధ్యాయు రాలు పరిమి ఝాన్సీరాణి బుధవారం పదవి విరమణ సందర్భంగా ఏసీడిపిఓ కృష్ణశ్రీ ఆధ్వర్యంలో అంగన్ వాడి సిబ్బంది ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కృష్ణశ్రీ మాట్లాడుతూ అనుక్షణం సెంటర్లోనిచిన్నారులను కంటికి రెప్పలాకాపాడిఎందరోవిద్యార్థులబంగారు భవిష్యత్తుకు ఝాన్సిరాణి బంగారు బాట లు వేశారనికొనియాడారు.చొప్పకట్లపాలెం 2 అంగన్వాడి ఉపాధ్యాయురాలుగా పదవి కాలాన్ని పూర్తిచేసుకున్న సంధ్య రాణి ఎల్లప్పుడు సుఖమయ జీవితం గడపాలని మనస్పూర్తిగా కోరుకున్నారు. ఝాన్సీరాణిని ఘనంగా సత్కరించిన ఐసీడీఎస్ సిబ్బంది,చిన్నారులు,మరియు కుటుంబసభ్యులు.ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ సరిత,అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్ వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## ఆపరేషన్‌తో అండాశయంలో

# భారీ కణితీ తొలగింపు

- విజయవంతంగా ప్రాణాపాయ స్థితిలో ఉన్న మహిళను కాపాడిన ప్రసూతి వైద్యురాలు బిందుపల్లవి
- అండాశయం క్యాన్సర్, వాటి లక్షణాలు చికిత్స నివారణ కు డాక్టర్ బిందుపల్లవి సూచనలు







**కొత్తగూడెం జూన్ 11 నవభూమి ప్రతినిధి:** తీవ్రమైన కడుపు నొప్పితో విజయవాడకు చెందిన ఓ మహిళ (33) బుధవారం ప్రసూతి సంతాన సాఫల్య వైద్యురాలు బిందుపల్లవి సంప్రదించారు. దీంతో పరీక్షల అనంతరం ఆమె అండాశయంలో భారీ కణతిని గుర్తించారు. ప్రాణాపాస్థితిలో ఉన్న ఆమెకు అత్యవసర క్లిష్టమైన ఆపరేషన్ చేసి భారీ కణితి ని విజయవంతంగా డాక్టర్ బిందు పల్లవి తొలగించారు. దీంతో కుటుంబ సభ్యులు ఆమెకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ బిందుపల్లవి క్యాన్సర్ వాటి లక్షణాలు చికిత్స నివారణ జాగ్రత్తలు గురించి కొన్ని సూచనలు చేశారు.భారతీయ మహిళలకు వచ్చే కేన్సర్లలో మొదటి, రెండు స్థానాలు రొమ్ము కాన్సర్, జననేంద్రియాల కాన్సర్ కాగా అండాశయ కేన్సర్ మూడో స్థానం. ఒవేరియన్ కేన్సర్ కి నిర్దిష్టమైన లక్షణాలు లేకపోవడం వల్ల చివరి దశ చేరే వరకూ వ్యాధిని గుర్తించడం కష్టం. దీన్ని సైలెంట్ కిల్లర్ అని కూడా అంటారు.అండాశయపు కేన్సర్ తొలి దశలో నిర్దిష్టమైన లక్షణాలుండవు కడుపునొప్పి, ఉబ్బరం అజీర్ణం, అలసట, బరువు తగ్గడం, ఆకలి లేకపోవడం, జీర్ణ క్రియలో మార్పులు వంటి అస్పష్టమైన లక్షణాలుంటాయి.ప్రాణాంతక కణితులు:క్యాన్సర్ కలిగి ఉంటాయి, అవి శరీరంలోని ఇతర భాగాలకు వ్యాపించగలవు.క్యాన్సర్ లేని కణితులు అవి ఇతర అవయవాలకు వ్యాపించవు.చికిత్స: అండాశయ కణితుల చికిత్స వాటి రకం,పరిమాణంపై ఆధారపడి ఉంటుంది.కొన్ని కణితులు స్వయంగా అదృశ్యమవుతాయి, మరికొన్ని కణితులను శస్త్రచికిత్స ద్వారా తొలగించవచ్చు.నిర్ధారణ: అండాశయ కణితి యొక్క స్వభావం గురించి నిర్ధారణ చేయడానికి,వైద్యులు అల్ట్రాసౌండ్, సీటీ స్కాన్, లేదా బయాప్సీ పరీక్ష చేయడం ద్వారా వ్యాధిని నిర్ధరిస్తారు. రక్తంలో సి ఏ 125 అనే ప్రోటీన్ స్థాయి పెరగడం కూడా కేన్సర్ సూచిస్తుంది.అండాశయ కేన్సర్ రిస్క్ లని తగ్గించుకోవడం ఎలా? అండాశయ కేన్సర్ ఉన్న మహిళల్లో 20% మంది 50 సంవత్సరాల కంటే తక్కువ వయస్సు గలవారు ఉంటున్నారు.ఎవరైనా స్త్రీ, 26 సంవత్సరాలకు మునుపే గర్భం దాల్చి, అది తొమ్మిది నెలలు నిండేవరకూ కొనసాగితే ఆమెకు అండాశయ కేన్సర్ రిస్క్ తగ్గుతుంది.బిడ్డలకు తల్లిపాలనివ్వడం ద్వారా ఈ రిస్క్ తగ్గుతుంది.ఫామిలీ ప్లానింగ్ (ట్యూబెక్టమీ) ఆపరేషన్,గర్భ కోశాన్ని తొలగించే హిస్టిరెక్టమీ ఆపరేషన్,తర్వాత కూడా ఈ రిస్క్ తగ్గుతుంది.పొగ త్రాగని వారికీ,సరైన బరువు మెయింటైన్ చేసే స్త్రీలలో ఈ రిస్క్ తక్కువగా వుంటుంది.ప్రారంభ దశలో కచ్చితమైన లక్షణాలు లేకపోవడం వల్ల ఎక్కువ మరణాలు సంభవిస్తాయి.వ్యాధి రాబోయేముందు అంచనా వేయడానికి, తొలి దశలోనే నిర్ధారించడానికి సమర్థవంతమైన స్క్రీనింగ్ పరీక్షలు లేవు. ఎందుకంటే అండాశయ క్యాన్సర్ యొక్క ఖచ్చితమైన కారణం తెలియదు.కేన్సర్ దశను అనుసరించి శస్త్రచికిత్స, కీమోథెరపీ, రేడియోథెరపీ ద్వారా చికిత్స చేస్తారు.ప్రారంభ దశలోనే నిర్ధారణ అయినట్లయితే విజయవంతమైన చికిత్సకు మంచి అవకాశం ఉంది.

# ప్రభుత్వ ఉపాధ్యాయుల పిల్లలు ప్రభుత్వ బడిలోనే

- ప్రభుత్వ ఉపాధ్యాయులు ఊకె కృష్ణ - రామేశ్వరీ దంపతుల నిర్ణయం పట్ల హర్షం
- తమ కూతురిని ప్రభుత్వ బడి ముత్తారపుకట్ట పాఠశాలలో చేర్పించిన ప్రభుత్వ ఉపాధ్యాయులు

**ఇల్లెందు జూన్ 11 నవభూమి ప్రతినిధి:** గుండాల మండలంలో ప్రభుత్వ ఉపాధ్యాయులుగా పని చేస్తున్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు మండలం మశివాగు గ్రామానికి చెందిన ఊకె కృష్ణ - రామేశ్వరి దంపతులు వారి కుమార్తె ఊకె నమశ్వితని బుధవారం ఎంపిపిఎస్ ముత్తారపుకట్ట ప్రభుత్వ పాఠశాలలో 2వ తరగతిలో చేర్పించారు. గత సంవత్సరం వరకు ఖమ్మంలోని కార్పొరేట్ పాఠశాలలో చదివించిన నమశ్వితని, ఊకె కృష్ణ ఈ సంవత్సరం ముత్తారపుకట్ట పాఠశాలలో చేర్పించారు. ఎంపిపిఎస్ ముత్తారపుకట్ట పాఠశాలలో ఉపాధ్యాయులు కబ్బాకుల రవి, అరె%శీ% రవికుమార్ ల పని విధానం, అంకితభావం, క్రమశిక్షణతో కూడిన నాణ్యమైన విద్యాబోధనని గమనించి తాము ఈ పాఠశాలలో చేర్పించామని ఊకె కృష్ణ అన్నారు. అదేవిధంగా ప్రభుత్వ పాఠశాలల పట్ల ప్రజల్లో నమ్మకం విశ్వాసం కలిగించాలనే ఉద్దేశంతో తమకు కార్పొరేట్ పాఠశాలలో చదివించే ఆర్థిక స్తోమత ఉండి కూడా తమ కూతురిని ప్రభుత్వ పాఠశాలైన ఎంపిపిఎస్ ముత్తారపుకట్ట పాఠశాలలో చేర్పించామని ఊకె కృష్ణ అన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో సుశిక్షితులైన ఉపాధ్యాయులు ఉంటారని, వారి బోధన ద్వారా అన్ని వర్గాల ప్రజలకు గుణాత్మక విద్య అందుతుందని, ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు మెరుగయ్యాయని అందరూ తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని ముత్తారపుకట్ట మాజీ సర్పంచ్ మంకిడి కృష్ణ కోరారు. ప్రభుత్వ ఉపాధ్యాయుల నిర్ణయం పట్ల ముత్తారపుకట్ట మాజీ సర్పంచ్ మంకిడి కృష్ణ, మసివాగు ముత్తారపుకట్ట గ్రామస్తులు, పాఠశాల ఉపాధ్యాయులు కబ్బాకుల రవి, అరె%శీ% రవికుమార్, అంగన్వాడి ఉపాధ్యాయురాలు ఈసం అంజమ్మ లు ఊకె కృష్ణ - రామేశ్వరీ ని అభినందిస్తూ హర్షం వ్యక్తం చేశారు.



# పెద్దమ్మ గుడిలో వైభవంగా చండీ హోమం







**పాల్వంచ టౌన్ జూన్ 11 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం, కేశ్వాపురం - జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దన్న గుడి) లో చండీ హోమం బుధవారం దేవస్థానం ఆవరణలో యాగశాలలో నిర్వహించారు. ముందుగా మేళ తాళాలతో, వేదమంత్రాలతో అమ్మవారి ఉత్సాహ విగ్రహమును దేవాలయం నుండి యాగశాలకు తీసుకొని వచ్చి, మండపారాధన, గణపతి పూజలు నిర్వహించి అనంతరం చండీ హోమం, చివరన పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. ఈ హోమంలో 22 మంది దంపతులు ఒక్కొక్కరు రూ.2516 రుసుము చెల్లించి చండీ హోమంలో పాల్గొన్నారు. అర్చకులు, వేద పండితులు చండీ హోమంలో పాల్గొన్న వారికి ఆశీర్వచనం తో పాటు అమ్మవారి శేష వస్త్రం, ప్రసాదం అందజేశారు. చండీ హోమం చేసుకున్న భక్తులకు అమ్మవారి అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు పెండ్లి రామిరెడ్డి, చెవు గాని పాపారావు, చెరుకూరి శేఖర్ బాబు, శనిగారపు శ్రీనివాసరావు, దుగ్గిరాల సుధాకర్ దేవస్థాన సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# శిక్షణ పూర్తి చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రదానం చేసిన ప్రిన్సిపాల్

**భద్రాచలం జూన్ 11 నవభూమి ప్రతినిధి:** ప్రభుత్వ డిగ్రీ కళాశాల భద్రాచలం నందు టీఎస్ కేసి మరియు ఐ.టి.సి ప్రథం సంయుక్తంగా నిర్వహించిన ఒకేషనల్ ట్రైనింగ్ మరియు ఎలక్ట్రికల్ నైపుణ్యాలపై 45 రోజుల శిక్షణతో పాటు విద్యార్థులకు ఉద్యోగ అవకాశాలు కల్పించే సర్టిఫికెట్ అందించడం జరిగిందని డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ జాన్ మిల్టన్ అన్నారు. బుధవారం నాడు డిగ్రీ కళాశాలలో 45 రోజుల శిక్షణ పూర్తి చేసుకున్న విద్యార్థులకు సర్టిఫికెట్లు ప్రధానం చేసిన అనంతరం ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విద్యార్థులు స్కిల్ డెవలప్మెంట్ అభివృద్ధి చేసుకొని అవకాశాలను అందిపుచ్చుకొని విజయవంతంగా ఉద్యోగాలు సాధించి విజయ పథములో పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి హవిలా, అకాడమిక్ కోఆర్డినేటర్ శ్రీమతి హిమజ, టీఎస్ కేసి కోఆర్డినేటర్ శ్రీమతి డాక్టర్ నాగ సమీరా, టి ఎస్ కే సి మానిటర్ శరణ్య మరియు ఐటిసి ప్రథం శిక్షకుడు నరసింహారావు, బలరాం, నరేష్, అధ్యాపకులు మరియు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# అంగన్వాడీలు పసిపిల్లలకు అమ్మ ఒడివంటిది

## సూపర్ వైజర్ చంద్రకళ





**భద్రాచలం జూన్11 నవభూమి ప్రతినిధి:** మూడేళ్లు నిండిన పసిపిల్లలకు అంగన్వాడీ కేంద్రాలు అమ్మ ఒడిలా పనిచేస్తున్నాయని సూపర్వైజర్ చంద్రకళ అన్నారు. అమ్మమాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా బుధవారం భద్రాచలం పట్టణమ్ లోని జగదీష్ కాలనీ. ఆదర్శ నగర్, ఎన్ టీ ఆర్ కాలనీ అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహించినటువంటి కార్యక్రమంలో వారు పాల్గొని ఇంటింటి కి వెళ్లి మూడేళ్ల పిల్లలను అంగన్వాడి కేంద్రాల్లో చేర్పించాలని తల్లిదండ్రులకు సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో పిల్లలకు ప్రభుత్వం అందజేసి సదుపాయాలు సౌకర్యాలు ఆహారం ఆరోగ్యం ప్రాథమిక విద్య అంశాలను వివరించారు. అలాగే దుమ్ముగూడెం ప్రాజెక్ట్ శాంతి నగర్ శాంతి నగర్ కాలనీ లో కూడా ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు జ్యోతి, ప్రమీల, పద్మ, ఝాన్సీ మేరీ, విశాలి స్థానికులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఆపరేషన్ సింధూర్ భాగస్వామ్య జవాన్‌కు సన్మానం

**కారేపల్లి,నవభూమి, జూన్11 :** ఆపరేషన్ సింధూర్‌లో భాగస్వామ్యమైన బీఎస్ఎఫ్ జవాన్ ను కారేపల్లి శ్రీ వెంకటసాయినగర్ కాలనీ వాసులు బుధవారం సన్మానించారు. శ్రీ వెంకటసాయినగర్ కు చెందిన బీఎస్ఎఫ్ జవాన్ జారె రవికుమార్ జమ్ముకాశ్మీర్‌లోని పహల్గాం ఉగ్రవాద దాడి అనంతరం పాకిస్తాన్ లోని ఉగ్రవాద స్థావరాలపై ఆపరేషన్ సింధూర్ దాడిలో పాల్గన్నారు. ఆపరేషన్ సింధూర్‌లో భాగంగా పంజాబ్ సరిహద్దుల్లో జరిగిన ఉగ్రవాదుల ఏరివేతలో చురుకుగా పాల్గన్నారు. అనంతరం సెలవులపై స్వగ్రామానికి వచ్చిన జవాన్ జారె రవికుమార్‌ను కాలనీ వాసులు అభినందనలతో ముంచెత్తారు. బిఎస్ఎఫ్ జవాన్ గా దేశ రక్షణలో పనిచేస్తున్న జారె రవికుమార్ నేటి యువతకు స్పూర్తిగా నిలిచాడని, భారత సైన్యంలో పనిచేస్తున్న రవి కుమార్ , వెంకట సాయినగర్ లో తమతో నివసించటం గర్వంగా ఉందని కాలనీవాసులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జవాన్ జారె రవికుమార్-మమత దంపతులను వెంకటసాయినగర్ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాలనీ కమిటీ అధ్యక్ష కార్యదర్శులు చందావత్ లక్ష్మణ్, ఈసం భాస్కర్, కమిటీ సభ్యులు ధనసరి సమ్మయ్య, పొదెం రాజు, చందావత్ నాగేశ్వరరావు, గుగులోతు రాంబాబు, దుర్గయ్య, శంకర్, రామకృష్ణ, బొల్లు హనుమంతరావు, ఉండం సాంబశివరావు, జోగా రామారావు, ఈశ్వర్, నాగేష్, శివ, వెంకన్న, రామారావు తదితరులు పాల్గొన్నారు.



# ఫోటోగ్రాఫర్ల కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేయాలి

## అసోసియేషన్ ఆధ్వర్యంలో తహశీల్దార్‌కు వినతి



**ఖమ్మం రూరల్, నవభూమి, జూన్ 11:** ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ ల కుటుంబాలకు రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఖమ్మం రూరల్ మండలం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఖమ్మం రూరల్ తాసిల్దార్ కు వినతి పత్రం అందజేశారు. అర్హులైన ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ కు సంబంధించి పెండింగ్ లో ఉన్న రేషన్ కార్డుల సమస్య పరిష్కారంతోపాటు నూతన రేషన్ కార్డులు మంజూరు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నారు. దీంతో తాసిల్దార్ సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ ఖమ్మం రూరల్ మండలం అధ్యక్షులు మల్లెల వీరన్న, ప్రధాన కార్యదర్శి టి రవి, సీనియర్ నాయకులు ఏ రామమూర్తి, ఎస్కే గౌస్, సభ్యులు శేఖర్, మధు, నాగరాజ్, సురేష్, ఉపేందర్, వకీల్, సాయి తదితరులు ఉన్నారు.

# నేటి నుండి బడులు ప్రారంభం

**ఏర్రుపాలెం,నవభూమి,జూన్11 :** ప్రభుత్వ ఆదేశాల మేరకు మండలంలోని అన్ని ప్రభుత్వ ప్రైవేట్ పాఠశాలలు నేడు గురువారం ప్రారంభం కానున్నాయని ఎంఈఓ మురళీమోహన్రావు తెలిపారు.బుధవారం నుండి ప్రభుత్వ పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో పాఠశాల లను శుభ్రపరిచారు.పాఠశాల గదులను, వంటశాలలను,మంచినీటి వసతిని, పాఠశాలల్లోని పారిశుధ్య పనులను పరిశీలించారు.విద్యార్థులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా పాఠశాలలను శుభ్రపరిచినట్లు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తెలిపారు.పాఠశాలల ప్రారంభం సందర్భంగాఅన్నిపాఠశాలలను ఉపాధ్యాయులు,పాఠశాలల పేరెంట్స్ కమిటీల ఆధ్వర్యంలో రంగవల్లులువేసి ప్రత్యేకంగాఅలంకరించారు.ఈ సందర్భం గా ఎంఈఓ మాట్లాడుతూ అన్ని పాఠశాల లకు,అన్ని తరగతులకు ప్రభుత్వం ద్వారా విద్యాశాఖ ఆధ్వర్యంలో పాఠ్యపుస్తకాలు అందినట్లు తెలిపారు.ఒకటి నుండి10వ తరగతివిద్యార్థులవరకుప్రభుత్వంఅందించేదుస్తులు ఐకెపి మహిళా సంఘాల ద్వారా కుట్టుపనులుపూర్తికావచ్చయనితెలిపారు

